RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## జగన్ బటన్ నొక్కుడులోనూ అవినీతి

### పూర్తిస్థాయి విచారణ జరిపించాల్సిందే

### మాజీమంత్రి దేవినేని ఉమ డిమాండ్

విజయవాడ,జూలై 27:ఏపీ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి విధ్వంసకర కార్యక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌కు మీడియా ముందు మాట్లాడే ధైర్యం లేదని, అందుకే ఆయన తాడేపల్లి ప్యాలెస్‌లో బ్లూ మీడియాకు పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. 151సీట్లు గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు మీడియా ఎదుటికి రాలేదు, మరిప్పుడు 11సీట్లకే పరిమితమైనా రారా? అంటూ జగన్‌ను ప్రశ్నించారు. చెరువు మీద అలిగినవాడి పరిస్థితి ఏమైందో నేడు అసెంబ్లీపై అలిగిన జగన్ పరిస్థితి కూడా అంతే అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఐదేళ్లలో జగన్ రెడ్డి రూ.12,93,216 కోట్ల ఆర్థిక విధ్వంసం చేశారని, ప్రజలపై రూ.9,74,556కోట్ల భారం మోపారని మాజీ మంత్రి దేవినేని ఉమా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386     85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 85     ఆదివారం 28-07-2024     పేజీలు :04     వెల:రూ.2.00

# వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్

### ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్‌పై చర్చ
### రాష్ట్రాల సహకారంతోనే సాధ్యం
### నీతి ఆయోగ్ తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్
### ప్రధాని మోడీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో భేటీ
### పలు రాష్ట్రాల సిఎంల గైర్హాజరు..మమత వాకౌట్
### వివరాలు వెల్లడించిన సిఇఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం



న్యూఢిల్లీ,జూలై27: వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం అయ్యే ప్రణాళికపై చర్చించామన్నారు. దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం అని వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పలు కీలక సూచనలు చేశారని సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మీడియాకు వెల్లడించారు. మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు 7 నిమిషాల సమయం ఇచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. అలాగే సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించాం. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నదని, కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు చాలా బాగున్నాయని, తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు. జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ నీతి ఆయోగ్ మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు. అయితే, వికసిత్ భారత్ -2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరపున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు.

# ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి

### వెంకటగిరిలో పోకిరీల ఆట కట్టించండి
### ఫిర్యాదులపై స్పందించి..పోలీసులకు హుకూం
### అర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాలు




అమరావతి,జూలై27: ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్నారు. తనకు వచ్చిన దరఖాస్తులను వెను వెంటనే పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. 'జనవాణి - జనసేన - భరోసా' పేరిట పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండిఅని పోలీసులు ఆదేశించారు. తిరుపతిలో జులాయిల ఆట కట్టించండని అన్నారు. ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకూం జారీ చేశారు. అర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాలు ఇచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖలకు పంపి, పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. అర్జీల స్వీకరణలో భాగంగా శనివారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. దీంతో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. సమస్యలు త్వరగా పరిష్కారం అవుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. జనసేన కార్యాలయంలో ఈరోజు కొన్ని దరఖాస్తులను పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. అయితే వెంకటగిరిలో మహిళలు, వృద్ధులను వేధిస్తున్నారంటూ ఓ మహిళ పంపిన అర్జీ పవన్‌ను కదిలించింది. వెంటనే ఆయన స్పందించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పవన్ కళ్యాణ్- తన కార్యాలయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలిస్తున్నారు. ఉదయం నుంచి డిప్యూటీ సీఎం తన కార్యాలయ సిబ్బందితో కలసి ప్రతి అర్జీని చదువుతున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన దరఖాస్తులతో పాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులకు పంపించడంతో పాటు, సమస్య తీవ్రతను బట్టి అధికారులతో పవన్ మాట్లాడుతున్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలిపిన సమస్య పవన్ కళ్యాణ్‌ని కదిలించింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్‌లపై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులు, యువతులు, మహిళలను వేధిస్తున్నారని వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతుల ఫొటోలు తీసి ఇంటర్నెట్‌లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ఎదుట బాధితురాలు వాపోయారు. సదరు యువకుల వివరాలు, బైక్స్‌పై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువకులను పట్టుకొని హెచ్చరిస్తే ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని బాధితులు పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. యువకులు ఒక మహిళా ఎస్ఐను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఆడ పిల్లలు, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తెలిపారు.

## బీజేపీ శాసనసభాపక్ష నేతగా విష్ణుకుమార్ రాజు ఎన్నిక



అమరావతి : ఆంధ్రప్రదేశ్ బీజేపీ శాసనసభాపక్ష నేత గా పి. విష్ణుకుమార్ రాజు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విశాఖపట్నం నార్త్ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. పార్టీ ఆదేశాల మేరకు విష్ణుకుమర్ రాజును ఎల్పీ లీడర్‌గా శనివారం ఎన్నుకున్నారు. 2014-19 మధ్య కూడా బీజేపీ ఎమ్మెల్యేగా చంద్రబాబు హయాంలో పనిచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పురోగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. 2019-24 మధ్య వైసీపీ పాలనలో రాష్ట్రం దిగజారిపోయేలా పాలన జరిగిందని ఆరోపించారు. తనను కూడా అనేక విధాలుగా ఇబ్బంది పెట్టారని తెలిపారు. బిల్లులు చెల్లించకుండా గుత్తేదారులను వేధించారని విమర్శించారు.మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేసి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో బీజేపీ 10 స్థానాల్లో పోటీ చేసి 8 చోట్ల విజయం సాధించారు. అదే విధంగా టీడీపీ 144 స్థానాలకు గాను 134 స్థానాల్లో, జనసేన 21 స్థానాల్లో పోటీ చేసి 21 చోట్ల గెలుపొందింది.

## వేంకటేశ్వరుని ఆశీస్సులతో అదనపు ఈవోగా బాధ్యతలు : వెంకయ్యచౌదరి

తిరుమల : టీటీడీ బోర్డు అదనపు ఈవోగా వెంకయ్యచౌదరి శనివారం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో



కలిసి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో ఆయనకు అర్చకులు వేదశీర్వచనం చేశారు. అడిషనల్ ఈవో కు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తీర్థప్రసాదాలు, స్వామివారి ల్యామినేట్ ఫోటో, గో ఉత్పత్తులను అందించారు.ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వేంకటేశ్వరుని ఆశీస్సులతో అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించారనని పేర్కొన్నారు. అడిషనల్ ఈవోగా తనకు అవకాశం కల్పించిన ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. యాత్రికులకు సౌకర్యాలను మెరుగుపరచడంలో ఫీడ్‌బ్యాక్ మెకానిజం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆలయ సంప్రదాయాన్ని కాపాడేందుకు, భక్తులకు అత్యంత అంకితభావంతో సేవ చేసేందుకు తగిన శక్తిని ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థిస్తున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఎస్వీబీసీ షణ్ముఖ్ కుమార్, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ-2 జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డీఈవో లోకనాథం, అధికారులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసిత కాలనీల్లో మంత్రుల పర్యటన

### బాబు ఆదేశాలతో ..ప్రజల కష్టనష్టాలపై ఆరా
### వారికి అండగా ఉంటామని హామీ


పోలవరం,జూలై27:వైకాపా హయాంలో నిర్వాసితులను గాలికి వదిలేశారని ఏపీ మంత్రులు విమర్శించారు. గోదావరి వరద కారణంగా ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను పరామర్శించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రుల బృందం శనివారం పోలవరం విలీన మండలాల్లో పర్యటించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి, హోం మంత్రి వంగలపూడి అనితతో కూడిన మంత్రుల బృందం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పర్యటించింది. కుక్కునూరు మండలం దాచారం పునరావాస కాలనీని సందర్శించిన మంత్రులు.. అక్కడ నిర్వాసితులకు అందుతున్న ప్రభుత్వ సహాయాన్ని పరిశీలించారు. సహాయ కార్యక్రమాలపై బాధితులు, అధికారులను ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పునరావాస కాలనీల్లో ఉన్న సమస్యలను బాధితులు మంత్రుల దృష్టికి



తెచ్చారు. అనంతరం అక్కడి నుంచి వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట చేరుకున్న మంత్రులు గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రస్తుతం పునరావాస కాలనీల్లో తలదాచుకుంటున్న వరద బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసరాలు అందిస్తున్నామని, వరద తగ్గిన తర్వాత ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం : వైఎస్ జగన్

అమరావతి : భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వైసీపీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. కలాం వర్ధంతి సందర్భంగా శనివారం ఎక్స్ వేదిక ద్వారా నివాళి అర్పించారు. దేశం గర్వించే శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా, రాష్ట్రపతి గా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు.'కలలు కనండి. వాటిని సాకారం చేసుకోండి' అంటూ యువతలో స్ఫూర్తిని నింపిన మిస్సైల్ మ్యాన్ కలాం అని పేర్కొన్నారు. మారుమూల గ్రామంలో జన్మించి, దేశ ప్రథమ పౌరుడి స్థాయికి ఆయన ఎదిగిన తీరు అందరికీ ఆదర్శనీయమని అన్నారు.





## రెండున్నర కోట్ల నగదు కేసు ఛేదన

### పారిపోయిన ఉద్యోగిని పట్టుకున్న పోలీసులు
### ఎటిఎం నగదుతో పరారైన ఉద్యోగి పట్టివేత

రాజమండ్రి,జూలై27 సంచలనం సృష్టించిన రెండున్నర కోట్ల నగదు దోపిడీ కేసు నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. కేవలం 12 గంటల్లోనే ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మీడియాతో మాట్లాడుతూ... హెచ్‌డీఎఫ్‌సీకి సంబంధించిన హిటాచీ ప్రైవేట్ సంస్థ ఉద్యోగులు అశోక్ కుమార్, రాజబాబు లు ప్రతీరోజు ఏటీఎంలలో నగదు నింపుతారని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో అశోక్ కుమార్ రూ.2.20 కోట్ల నగదుతో పరారయ్యాడన్నారు. ఐదు పోలీస్ బృందాలతో గాలించామని... కొత్తపేటలో షిఫ్ట్ కారును వదిలి సెల్‌ఫోన్ విడిచి పెట్టి పరారైనట్లు గుర్తించామన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి నిందితుడ్ని పట్టుకున్నామని తెలిపారు. 50 వేలు కారు అద్దెకు ఇచ్చారన్నారు. రూ.2.20 కోట్లు నిందితుడు నుంచి రికవరీ చేశామన్నారు. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా రికవరీ చేశామని తెలిపారు. నిందితుడిని 12 గంటల లోపే పట్టుకున్నామని తెలిపారు. ప్రతీరోజూ ఏటీఎంలలో నగదు ఫిల్ చేయటం వల్ల ఎక్కువ డబ్బుతో వ్యాపారం చేయాలనే కోరికతో ఇలాంటి దారుణానికి పాల్పడినట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితుడిని మండపేట సమీపంలో పట్టుకున్నట్లు చెప్పారు. బ్యాంక్‌లు ఏటీఎంలలో నగదు నింపే బాధ్యతను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తున్నారని.. బ్యాంక్‌లను కూడా జీపీఎస్‌తో అనుసంధానం చేస్తామన్నారు. సీసీ కెమెరాలు కూడా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో పోలీస్ ప్రజలకు మరింత దగ్గరవుతుందని... రాత్రిపూట రోడ్లపై తిరిగే నేరస్తులను కట్టడి చేస్తామని ఎస్పీ నరసింహ కిషోర్ వెల్లడించారు. పోలీసుల క్విక్ రియాక్షన్‌పై అభినందనలు వెల్లువెత్తున్నాయి. బీఆర్ అంబేదక్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరంపురం మండలానికి చెందిన వాసంశెట్టి అశోక్ కుమార్ హెచ్‌డీఎస్‌సీలో ఉద్యోగం చేస్తున్నాడు. అశోక్ కుమార్ ఏటీఎంలలో నగదు నింపే ఉద్యోగి. ఈ క్రమంలో ఎప్పటిలాగే తోటి సిబ్బందితో కలిసి దానవాయిపేట హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నుంచి రెండున్నర కోట్లు నగదు తీసుకొని ఏటీఎంలలో నగదు నింపేదుకు అశోక్ బయలుదేరాడు.

ప్రస్థానం



# సంపాదకీయం

ఆదివారం 28-07-2024

## ప్రపంచంలో 3వ యుద్ధం...

ప్రపంచంలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ గురించి తెలియని వారు ఉండరు. ఎవరూ చేయని వినూత్న ప్రయోగాలు ఆయన చేస్తుంటారు. ఎవరికీ రాని ఆలోచనలు ఆయనకు వస్తుంటాయి. దక్షిణ కొరియాపై ఎప్పుడూ ఏదో ఒక విధంగా దాడులు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు కిమ్. ఈ క్రమంలోనే కిమ్ దక్షిణ కొరియాకు వందల కొద్ది బెలూన్లు పంపించాడు. అందులో ఆశ్చర్యపోవడానికి ఏముంది. కిమ్ పంపించింది బెలూన్లే కదా అని ఈజీగా కొట్టిపడేయ కండి. ఇప్పుడు ఆ బెలూన్లే ఇంటర్నెట్ లో సంచలనాలు సృష్టిస్తున్నాయి. అసలు ఈ తరహా ఆలోచనలు కిమ్ క ఎలా వస్తాయబ్బా అని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంతకీ ఆ బెలూన్లో ఏమున్నాయో తెలుసా? యుద్ధం అంటే ఏంటీ? కత్తులు, గన్స్ తో తలపడతారు. లేదా జెట్స్ తో ఫైట్ చేస్తారు. అది కాదంటే మాటల యుద్ధానికి దిగుతారు. ఇదే కదా యుద్ధం అంటే.. కానీ అక్కడ అలా కాదు. చెత్తతో యుద్ధం చేసుకుంటారు. మరి అంతే కదా చెత్తతో యుద్ధమేంటీ చెప్పేవారు లేకగానీ అసలు వీరి మధ్య చెత్త యుద్ధం ఎలా స్టార్ట్ అయింది. అసలు అది ఎలా నడుస్తోంది చెప్తే.. నవ్వు.. బాధ రెండు కలుగుతాయి. గత కొంత కాలంగా ఉభయ కొరియా దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. అగ్ర రాజ్యం అయిన అమెరికాతో దక్షిణ కొరియా చేపట్టే సైనిక విన్యాసాలకు స్పందనగా ఉత్తర కొరియా తరుచూ క్షిపణులతో దాడులు చేస్తూనే ఉంటుంది. కిమ్ జోంగ్ ఉన్ పొరుగు రాజ్యమైన దక్షిణ కొరియాపై ఓ వింతైన ప్రతీకారం తీర్చుకున్నాడు. ఈసారి క్షిపణులు, బాంబులతో కాదు. ఓ 'చెత్త' ఐడియాతో వచ్చాడు. కిమ్ తన పొరుగు దేశంలో బెలూన్ల ద్వారా చెత్త, విసర్జన పదార్థాలను జారవిడిచి ప్రతీకారం తీర్చుకున్నాడు. దీంతో దక్షిణ కొరియాలోని కొంతమంది బెలూన్ల ద్వారా ఉత్తర కొరియాలోకి లేఖలు పంపడం మొదలు పెట్టారు. దీనికి ప్రతీకార చర్యగా కీమ్ ఈ చెత్త దాడి చేసినట్లు తెలుస్తుంది. బుధవారం ఉదయం ఉత్తర కొరియా, బెలూన్లు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. అవి సరిహద్దు దాటిన తర్వాత సియోల్కు ఉత్తరంగా ఎగిరాయని పేర్కొంది. బెలూన్ల నుంచి పడే వస్తువుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అయితే ఈ చెత్త దాడిలో ఎలాంటి నష్టం జరగలేదని దక్షిణ కొరియా తెలిపింది నిజానికి మే నెల చివరి వారం నుంచి ఈ బెలూన్ల యుద్ధం సాగుతోంది. ఉత్తర కొరియా ఇలా బెలూన్లు పంపడం ఇది పదో సారి ఇప్పటి వరకు 2,000 కంటె ఎక్కువగానే బెలూన్లను ప్రయోగించారు. ఆ బెలూన్లలో ఎరువులు, సిగరెట్ పీకలు, చెత్త వస్తువులు, వ్యర్థాలు ఉంటున్నాయి. అయితే దక్షిణకొరియా పంపిన బెలూన్లకు ప్రతీకారంగానే మేము బెలూన్లను పంపుతున్నామని ఉత్తర కొరియా చెబుతోంది. కొత్త కొరియా చెత్త బెలూన్లకు గతంలో దక్షిణ కొరియా గట్టి జవాబునిచ్చింది. సరిహద్దుల్లో పెద్ద పెద్ద లౌడ్‌స్పీకర్లను ఏర్పాటు చేసి ఉత్తర కొరియా వ్యతిరేక ప్రచారాలను ప్రారంభించింది. సైనిక స్థావరాలు ఉన్న ఉత్తర కొరియా ప్రాంతాల్లో లౌడ్ స్పీకర్ల ద్వారా ఐ-పాప్ సంగీతం, విదేశీ వార్తలతోపాటు, ప్యాంగ్యాంగ్ వ్యతిరేక ప్రసారాలను దక్షిణ కొరియా సైన్యం హోరెత్తిస్తోంది. అయితే ఉత్తర కొరియాలో విదేశీ వార్తలు, ఐ-పాప్ పాటలు వినడం తీవ్ర నేరాలుగా పరిగణిస్తారు. అవి దేశంలోని ప్రజల పట్ల ప్రభుత్వ వ్యతిరేక భావాలను నాటుతుందని, తన అధికారాన్ని బలహీనపరుస్తుందని నియంత కిమ్ జోంగ్ ఉన్ భావిస్తారు. అందుకే వాటిని అక్కడ నిషేధించారు. 2015లో ఇలాగే దక్షిణ కొరియా లౌడ్ స్పీకర్లతో ఉత్తర కొరియా వ్యతిరేక ప్రచారం చేయగా ప్రతిచర్యగా కిమ్ ప్రభుత్వం ఫిరంగులను పేల్చింది. అప్పట్లో అది ఉద్రిక్త పరిస్థితులకు తావిచ్చింది. మళ్లీ ఆ పరిస్థితులే ఎదురైతే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని దక్షిణ కొరియా బలగాలను ఆదేశించింది. నిజానికి వీరి మధ్య ఇలా చెత్తతో యుద్ధం జరగడం మొదటిసారేం కాదు.. 1950లో కొరియన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి దక్షిణ కొరియా, ఉత్తర కొరియా మధ్య బెలూన్లతో యుద్ధం జరుగుతోంది. ఒక దేశం పైకి మరొక దేశం ఈ రకమైన బెలూన్లను పంపుతున్నారు. ఈ చెత్త దాడి గురించి ఇటీవల సౌత్ కొరియా ఐక్యరాజ్య సమితి బృందానికి తెలియజేసింది. అనుమానాస్పద వస్తువులపై స్థానిక ప్రజలను అప్రమత్తం చేసింది. ఇలాంటి వస్తువులతో ఇళ్లకు, ఎయిర్ పోర్ట్, రోడ్లకు ప్రమాదం అని దక్షిణ కొరియా సైనికులు అంటున్నారు. వీటి వల్ల ఉత్పన్నమయ్యే పర్యవసనాలకు కిమ్ దే బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి చిల్లర పనులు, అమానవీయ పనులు కిమ్ వెంటనే ఆపాలని హెచ్చరించింది. ఇప్పటికే రష్యా-ఉక్రెయిన్ బాంబులతో యుద్ధం చేస్తోంది. మరో పక్క ఇజ్రాయెల్-హమాస్ నెత్తురోడుతోంది. ఈ సమయంలో వీళ్ల చెత్తయుద్ధం చర్చగా మారింది. అసలే కిమ్ కి తిక్కెక్కువ అని అందరికీ తెలుసు.. ఎప్పుడు ఫుల్ స్టాప్ పెడతారో.. తెలియదు.

# పోలవరం పూర్తయితే మారనున్న రూపురేఖలు

విజయవాడ, విశాఖపట్టణం, జులై 27 పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి అటు బడ్జెట్‌లో కేంద్రం హామీ ఇవ్వడం.. ఇటు తొలి దశ నిర్మాణానికి 12 వేల కోట్ల పెండింగ్ నిధులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఏపీ ప్రభుత్వం కూడా పోలవరం నిర్మాణంపై మరింత ఫోకస్ పెంచింది. వీలైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తి చేసే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే అంతర్జాతీయ నిపుణుల బృందం పర్యటించి పోలవరంపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి నివేదిక తయారు చేసింది. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రధానంగా ఉన్న అడ్డంకులేంటి..? ప్రస్తుతం ఏ మేరకు పనులు పూర్తయ్యాయి..? ఇక చేయాల్సిందేంటి..? దీనిపై చంద్రబాబు ప్రభుత్వానికి కూడా క్లారిటీ వచ్చింది. దీంతో పనుల్లో వేగం పెంచి.. వీలైనంత త్వరగా ప్రాజెక్ట్ కంప్లీట్ చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది ఏపీ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టుపై మళ్లీ దృష్టి పెట్టారు. గత ఐదేళ్లుగా ప్రాజెక్టుకు ఏర్పడ్డ అవాంతరాలను తొలగించుకుంటూ నిర్మాణాన్ని వేగం పెంచే ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనికి కేంద్రం నుంచి కూడా సానుకూల వాతావరణం కనిపిస్తుండటంతో ప్రాజెక్ట్ పనులు స్పీడందుకోనున్నాయి. ఇప్పటికే సీఎం చంద్రబాబు పోలవరంలో పర్యటించి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆపై అసెంబ్లీ సాక్షిగా పోలవరం ప్రాజెక్ట్‌పై శ్వేతపత్రం విడుదల చేశారు. పోలవరం డ్యామ్ సైట్ ను పరిశీలించేందుకు అంతర్జాతీయ నిపుణుల బృందాన్ని పిలిచింది ప్రభుత్వం. అమెరికా నుంచి జియాన్ ఫ్రాంకో డి సిస్కో, డేవిడ్ బి.పాల్, కెనడా నుంచి సీన్ హించ్‌బర్గర్, రిచర్డ్ డోన్నెల్లీ ఈ ప్రాజెక్ట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ నలుగురూ సాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణరంగ నిపుణులు. పోలవరం డిజైన్, ప్రాజెక్ట్ చీఫ్ ఇంజినీర్, ఇతర నీటిపారుదల అధికారులు, సెంట్రల్ వాటర్ కమిషన్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సెంట్రల్ సాయిల్ రీసెర్చ్ స్టేషన్, ఇంకొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థల ఉన్నతాధికారులతో చర్చించారు. ప్రాజెక్టు డిజైన్‌కి సంబంధించిన వివరాలు, ఇతర డాక్యుమెంట్లు అన్నీ ఈ ఎక్స్‌పర్ట్స్ టీమ్ పరిశీలించింది. జెట్ గ్రౌంటింగ్, సీపేజ్‌లపై రిపోర్ట్‌ను కూడా ప్రత్యేకంగా తయారు చేసింది. అలాగే డయాఫ్రమ్ వాల్ లాంటివి నిర్మించిన చోట నీటి ఒత్తిడి లెక్కగట్టింది. ప్రాజెక్ట్ నిర్మించిన కంపెనీలతో మాట్లాడి గ్రౌండ్ రియాలిటీ ఏంటో అర్థం చేసుకుని.. ఎక్కడ తప్పులు జరిగాయి. వాటిని ఎలా రెక్టిఫై చేయాలనేదానిపై సమగ్ర నివేదిక తయారు చేశారు. దాన్ని ఏపీ ప్రభుత్వానికి అందించారు. ప్రస్తుతం పోలవరం నిర్మాణానికి సంబంధించి టెక్నికల్ ప్రాబ్లమ్స్ చాలానే ఉన్నాయి. అప్పర్ కాపర్ డ్యామ్‌లో సీపేజీ వస్తోంది. ఇది నిర్మాణ పనులకు అవాంతరంగా మారుతోంది. సీపేజీ వ్యవహారం పోలవరం భవితవ్యానికి సవాల్‌గా ఉండబోతోంది. మెయిన్ డ్యామ్‌లో భాగంగా నిర్మించిన డయాఫ్రమ్ వాల్ మూడేళ్ల క్రితం వచ్చిన భారీ వరదల్లో కొట్టుకుపోయింది. డయాఫ్రమ్ వాల్ స్థానంలో రింగ్ ఫెన్సింగ్ చేస్తే సరిపోతుందని మొదట కమిటీ నివేదిక ఇచ్చింది. దీనికి సమాంతరంగా మరో డయాఫ్రమ్ వాల్ నిర్మించడం ఉత్తమమని కూడా మరో నివేదిక ఇచ్చింది. ఏం చేస్తే ప్రాజెక్ట్ శాశ్వతంగా , డ్యామేజ్‌కు ఆస్కారం కాకుండా ఉంటుందనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. 1941 నుంచే పోలవరం ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఉంది. కొన్ని దశాబ్దాలు ఆ కల కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత 2004లో ప్రాజెక్ట్ మొదలైంది. రెండు దశాబ్దాలు గడిచాయి. ఇంకా ఎన్నో అవాంతరాలను ఎదుర్కొంటూ ఉంది. 2014 రాష్ట్ర విభజన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు అటవీ, పర్యావరణ అనుమతులతో పాటు ముంపు ప్రాంతాలు పెద్ద అడ్డంకిగా మారాయి. తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేయడంతో దానికి పరిష్కారం దొరికింది. కానీ.. భూసేకరణ , పునరావాసం, బాధితులకు నష్టపరిహారం రూపంలో అంచనా వ్యయం అమాంతం రెట్టింపు అయిపోయింది. ఇప్పటికి 72 శాతం ప్రాజెక్ట్‌ను పూర్తి చేశారు. వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. దీనికి మరమ్మతులు చేయాలంటే 436 కోట్లు ఖర్చవుతుంది. కొత్త డయాఫ్రమ్ వాల్ కట్టాలంటే దాదాపు వెయ్యి కోట్లు అదనపు ఖర్చు. ఏ విధంగా చూసినా దెబ్బతిన్న డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఇప్పుడు మళ్లీ ఖర్చు చేయాల్సిన అవసరం ఏర్పడుతోంది. అంతే కాదు రెండు నుంచి నాలుగు సీజన్ల సమయం కూడా వృథా అవుతుంది. దీనికి తోడు 2019 తర్వాత కాంట్రాక్టర్లను మార్చడంతో హెడ్ వర్క్స్ నిలిచిపోయాయి. అప్పర్, లోయర్ కాఫర్ డ్యాంలు దెబ్బతిన్నాయి. గైడ్ బండ్ దెబ్బతినడంతో విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణం కూడా ఆగిపోయింది. అటు ఏళ్లు గడవటం, ఇటు అంచనా వ్యయం పెరగడం, వరదలు ఇతర కారణాల వల్ల ప్రాజెక్ట్ కొంత దెబ్బతినడంతో ఇప్పుడు మళ్లీ మరమ్మతులు సహా కొత్త పనులను కూడా ప్రారంభించాల్సిన అవసరం ఏర్పడింది. 2014-2019 మధ్య దాదాపు 11 వేల 5వందల కోట్లు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చు చేశారు. 24 గంటల్లో 32 వేల 315 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేసి గిన్నిస్ బుక్ రికార్డుకెక్కిన ఘనత కూడా ఆ ప్రాజెక్టుకు ఉంది. పోలవరంలో డయాఫ్రం వాల్ డెప్త్ 90 మీటర్లు. 20 మీటర్ల ఎత్తు, 16 మీటర్ల వెడల్పుతో అతి భారీ గేట్లు ఉంటాయి. 390 కిలోమీటర్ల పొడవైన కుడి, ఎడమ కాల్వలతో నిర్మాణపరంగా ఈ ప్రాజెక్ట్ అతి పెద్దది. ప్రాజెక్ట్ పూర్తయితే దాదాపు 7లక్షల 20వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. 28 లక్షల 50 వేల మందికి తాగునీటి అవసరాలు తీరుతాయి. అంతేకాదు, పోలవరం ద్వారా 960 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేయొచ్చు. వాటర్ టూరిజం కూడా సాధ్యపడుతుంది. పరిశ్రమలకు నీటి కొరత అనే సమస్యే ఉండదు. వరదల కారణంగా ఏటా ఏపీకి ఎంతో నష్టం కలుగుతోంది. ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తే ఆ కష్టాలు కూడా తొలగిపోతాయి. ఈ ప్రాజెక్టు సాయంతో 50 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని పక్కకు మళ్లించవచ్చు. పోలవరం పూర్తయితే లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ ద్వారా దాదాపు ఏపీ మొత్తానికి సాగునీరు, తాగునీటి అవసరాలు తీరుతాయి. అటు ఉత్తరాంధ్రలోని విశాఖ , ఉభయగోదావరి, కృష్ణా, ఇటు రాయలసీమకు కూడా నీటిని అందించే అవకాశముం టుంది. ఇలా వరదల సమయంలో సముద్రంపాలయ్యే 3 వేల టీఎంసీల నీటిని ఒడిసిపడితే రాష్ట్రం కరువురహితంగా మారి.. సస్యశ్యామలమవుతుంది. ఇది ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం. పోలవ రం ప్రాజెక్టు ఎప్పుడో పూర్తి కావాల్సి ఉన్నా.. కేంద్రం సాయం చేయకపోవడం, ప్రభుత్వాలు మారటం, ప్రాధాన్యాలు తగ్గడంతో ఇన్నాళ్లూ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ వచ్చింది. ఇప్పుడు ఏపీతో పాటు కేంద్రంలో కూడా ఎన్డీయే కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంది. అనుమతులు, నిధులు రాబట్టడంలో పెద్దగా కష్టపడాల్సిన అవసరం ఉండదు. దీనికి తోడు కేంద్రం కూడా పోలవరం పూర్తి చేసే బాధ్యత తమదేనని ప్రకటించడంతో రాష్ట్ర సర్కార్ ప్రాజెక్ట్ పనుల్ని మరింత వేగం చేయాలనుకుంటోంది. ఇప్పటివరకు జరిగిన నష్టాన్ని అధిగమిస్తూ.. అంతర్జాతీయ నిపుణులు, దేశీయ ఐఐటీ నిపుణులు, సీడబ్ల్యూసీ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సవాళ్లను అధిగమించనుంది.

# మేయర్ స్రవంతిని వీడని కష్టాలు

నెల్లూరు, జూలై 27 నెల్లూరు మేయర్ స్రవంతిని కష్టాలు వెంటాడుతున్నాయి. మేయర్ భర్త ఐఏఎస్ సంతకం ఫోర్జరీ కేసులో నిందితుడిగా ఉన్నారు. నేడో, రేపో అరెస్టు అన్నట్లుగా ఉంది పరిస్థితి. కష్టాల నుంచి బయటపడేందుకు మేయర్ టీడీపీ ముఖ్యనేతలను కలిసే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇంతకీ నెల్లూరు మేయర్?ను అంతలా వెంటాడుతున్న ఆ సమస్యలు ఏంటి.? నెల్లూరు కార్పొరేషన్ గత ఎన్నికల్లో వైసిపి వశమైంది మొత్తం 54 డివిజన్లో క్లీన్ స్వీప్ చేసి మేయర్ పీఠాన్ని దక్కించుకునే అదృష్టం స్రవంతిని వరించింది. అయితే రాష్ట్రంలో అధికారం మారడం, కార్పొరేషన్?లో జరిగిన తప్పిదాలు ఇప్పుడు ఆమెను అటు రాజకీయంగా.. ఇటు కేసులు పరంగా ఇబ్బందులు వెంటాడుతున్నాయి. మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ కార్పొరేషన్?లో కొన్ని ఫైల్స్ సంతకాల విషయంలో ఫోర్జరీకి పాల్పడ్డారన్న విషయం రాజకీయంగా దుమారం చెలరేగింది. ఎన్నికల ముందే ఈ ఆరోపణలు వచ్చాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక దీనిపై ప్రాథమిక విచారణ జరిగింది. ఐఏఎస్ అధికారిగా ఉన్న నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ సంతకాలు ఫోర్జరీ అయినట్లు గుర్తించారు. కార్పొరేషన్ పరిధిలో జరిగిన అపార్ట్మెంట్ల తాలూకు మార్టేజ్ ఫైల్స్?ను క్లియర్ చేసేందుకు కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన విషయం బయటపడింది. నాలుగు ఫైళ్లు ఈ విధంగా ఫోర్జరీ సంతకాలతో విడుదల అయినట్టు తెలిసింది. కమిషనర్ వికాస్ మరమ్మత్ తన సంతకం ఫోర్జరీ అయినట్టు విచారం జరపాలని విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ విచారణలో ఐఏఎస్ అధికారి సంతకం ఫోర్జరీ జరిగినట్లు గుర్తించారు. ఇందులో మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్.. అలాగే టౌన్ ప్లానింగ్ సిబ్బంది హస్తం ఉన్నట్టు తేలడంతో జిల్లా ఎస్పీకి నెల్లూరు కమిషనర్ ఫిర్యాదు చేశారు. విచారణ మొదలుపెట్టిన పోలీసులు మొదటగా ఏడుగురి పాత్ర ప్రధానంగా ఉన్నట్లు గుర్తించారు. మేయర్ భర్త జయవర్ధన్ ప్రోద్బలంతో ఫోర్జరీ చేసి కోట్లాది రూపాయల ఆర్జించినట్లు గుర్తించారు. ఈ స్కాంలో వీళ్లంతా కలిసి కోట్లాది రూపాయలు లబ్ధి పొందడంతో పాటు.. కార్పొరేషన్?కు రావాల్సిన కోట్ల విలువైన రుసుములు రాకుండా పోవడం గమనార్హం. విచారణలో భాగంగా జయవర్ధన్?తో పాటూ నలుగురు కార్పొరేషన్ సిబ్బంది,

మరో ముగ్గురిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. జయవర్ధన్?ను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయితే మేయర్ భర్త ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. చెన్నైలో ఉన్నట్టు సమాచారం రావడంతో అక్కడకు వెళ్లిన పోలీసులకు ఫలితం లేకపోయింది. కేసులు అరెస్టులనుంచి తప్పించుకునేందుకు మేయర్ స్రవంతి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన మంత్రులు అలాగే నారా లోకేషన్ కూడా కలిసేందుకు స్రవంతి తనకున్న పరిచయాలతో అమరావతిలో గత కొద్ది రోజులుగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దలే తమను ఈ కష్టాల నుంచి బయటపడేయాలని విజ్ఞప్తి చేసేందుకు అమరావతిలోనే తిష్ట వేసినట్టు సమాచారం. కార్పొరేషన్?కు రావాల్సిన ఆదాయానికి గండి కొట్టడం.. సాక్షాత్తు ఐఏఎస్ అధికారి సంతకాన్ని ఫోర్ జివి చేయించి తద్వారా లబ్ధి పొందడం అనేది తీవ్రమైన కేసుగా పోలీసులు చెబుతున్నారు.

# హర్షకుమార్.. దారెటు

కాకినాడ, జూలై 27 కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన హర్షకుమార్ ఇప్పుడు ఏ రాజకీయ పార్టీలోనూ లేరు. కాంగ్రెస్ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున కూడా పోటీ చేయలేదు. అన్ని పార్టీల నేతలనూ విమర్శిస్తున్నారు. అమలాపురం నుంచి రెండు సార్లు హర్షకుమార్ ఎంపీగా గెలిచారు. గత ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసేందుకు ప్రయత్నించినా అవకాశం దొరకలేదు. 2019లో వైసీపీలో చేరినా టిక్కెట్ రాకపోవడంతో బయటకు వచ్చారు. విశాఖలో పోర్ట్ లో పట్టుబడిన డ్రగ్స్ కేసు విచారణ ఎందుకు తెర వెనక్కి వెళ్లిపోయిందని మాజీ ఎంపీ హర్షకుమార్ ప్రశ్నించారు. రాజమండ్రిలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన కీలక అంశాలపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీకి విశాఖ డ్రగ్స్ కేసుతో సంబం ధాలు ఉన్నట్లు తనకు అనుమానం ఉందన్నారు. కేసు దర్యాప్తును సిబిఐ ఎందుకు ఆపివేసిందని ఆయన ప్రశ్నించారు. విశాఖ డ్రగ్స్ కేసులో పార్లమెంట్ లో వివరణ ఇవ్వాలని హర్షకుమార్ డిమాండ్ చేశారు. పోలవరంలో కొత్త డయాఫ్రమ్ వాల్ కట్టాలని చంద్రబాబు ప్రభుత్వం కేంద్రాన్ని అడిగిందని హర్షకుమార్ తెలిపారు. పోలవరంలో ఇప్పటివరకు కొట్టింది అంతా వృధా అయ్యిందన్నారు. పోలవరం ప్రాజెక్టు మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తుందని.. డయాఫ్రమ్ వాల్ సరిగ్గా కట్టకపోతే గోదావరి జిల్లాలు కొట్టుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టులో సింగిల్ కాదు డబుల్ డయాఫ్రమ్ వాల్ కట్టాలన్నారు. టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకున్నాయని మండిపడ్డారు. పోలవరం ఇలా అవ్వడానికి ప్రథమ దోషి చంద్రబాబు, రెండో దోషి జగన్ అన్నారు. పోలవర ంలో అక్రమాలపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యాలని డిమాండ్ చేశారు. లేకపోతే తానే పోలవరంపై సుప్రీంకోర్టులో పిల్ వేస్తానునని స్పష్టం చేశారు. బడ్జెట్ లో అమరావతికి 15వేల కోట్లు ఎలా ఇస్తారో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పలేదని హర్షకు మార్ తెలిపారు. గ్రాంట్ గా ఇస్తారో .. లోన్ గా ఇస్తారో ఇంకా చెప్పలేదన్నారు. ల కేంద్రంలో బలం ఉండి కూడా చంద్రబాబు, పవన్ లు ప్రత్యేక హోదా సాధించలేకపోవడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు అసెంబ్లీలో హెడ్మాస్టర్ లా వ్యవహరిస్తున్నారని.. అసెంబ్లీలో సభ్యులు ఆయన నిలబడాలంటే నిల్చుంటునతన్నారు, కూర్చోమంటే కూర్చుంటున్నారన్నారు. ఢిల్లీలో జగన్ సినిమా నటుడిలా యాక్ట్ చేశారన.?. ల ఒక రౌడీషీటర్ హత్యకు ఢిల్లీ వెళ్లి జగన్ నాటకాలు ఆడారని మండిపడ్డారు. జగన్ హయాంలో అప్రజాస్వామ్య పాలన గతంలో ఏ ప్రభుత్వంలో జరగలేదన్నారు.

## ఇండియా కూటమితో చెలిమి కోసం చెట్టపట్టాల కోసం జగన్ తహతహ, టీడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడి

కర్నూలు జులై 27:రాష్ట్రంలో గడిచిన 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో మాఫీయాలు, అవినీతి, అరాచకాలు, హత్యలు, విధ్వంసాలతో పాలన చేసిన జగన్మోహన్రెడ్డిని ప్రజలు ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హె?దా కూడా లేకుండా 11 స్థానాలకే పరిమితం చేసినా ఇంకా వారికి జ్ఞానోదయం కాలేదనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడించారు. ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత మతి స్థిమితం కోలోయిన జగన్మోహన్రెడ్డి దిక్కుతోచని పరిస్థితిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యన్.డి.ఎ. కూటమి ప్రభుత్వంపైనా ఏదేదో మాట్లాడుతున్నారనీ, జగన్ చేస్తున్న పిచ్చిమాటలను ఆంద్రరాష్ట్ర ప్రజలు పట్టించుకోకపోవడంతో తన నాటకాన్ని డిల్లీకి మార్చారనీ, అక్కడ ఇండియాకూటమితో చెలిమికోసం, చెట్టపట్టాల కోసం తహతహలాడుతున్నారని తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయాలలో ఉన్న నారా చంద్రబాబునాయుడు పర్యాయములు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినా, రాష్ట్రంలో ప్రతిపక్షనాయకుడుగా ఉన్నా ఏ రోజు జగన్లాగా స్వార్థం కోసం పనిచేయలేదనీ, అనునిత్యము ప్రజలకొరకు, ప్రజాసమస్యలకోసం పాటుపడ్డారని గుర్తుచేశారు. జగన్మోహన్రెడ్డి గతంలో తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని లక్షల కోట్ల ప్రజాదనాన్ని దోచేసి 16 నెలలు జైలుజీవితం గడిపి బెయల్పై బయట ఉన్నారనీ, జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కొనసాగించిన అరాచక పాలనతో ప్రజాధనాన్ని అప్పనంగా దోచేసి అత్యధిక సంపన్నులైన ముఖ్యమంత్రులలో మొదటివారిగా నిలిచారంటే వారి పాలనలో ఏమేరకు ప్రజల సొమ్ము దోచారో చెప్పనక్కరలేదు. రాష్ట్రాన్ని మొత్తం దోచేసి సుమారు 10 లక్షల కోట్ల మేరకు అప్పులభారం వేసి వెళ్లారనీ, అంతేకాకుండా తన ప్రచార ఆర్భాటాల కోసం 858 కోట్లు పత్రికలకు ఖర్చుచేయగా అందులో అబద్దాల తన సాక్షి దినపత్రికకే 403 కోట్ల మేరకు ఖర్చుచేశారు.

# పెద్దిరెడ్డి, చంద్రబాబు మధ్య వివాదానికి కారణమా....

తిరుపతి, జూలై 27, (న్యూస్ పల్స్)పెద్దిరెడ్డి తో చంద్రబాబుకు దశాబ్దాల వైరమా? వారి మధ్య విభేదాలు ఇప్పటివి కాదా? గతంలో చంద్రబాబును పెద్దిరెడ్డి కొట్టారా? దానిని సహించుకోలేక చంద్రబాబు ఎదురు దాడికి దిగుతున్నారా? అధికారాన్ని అడ్డం పెట్టుకొని పెద్దిరెడ్డిని తొక్కేయాలని చూస్తున్నారా? పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఏపీలో శాంతిభద్రతలు క్షీణించాయని, ఇండియా కూటమిలోకి వైసిపి చేరికపై క్లారిటీ ఇస్తూ ఈరోజు జగన్ మీడియాతో మాట్లాడారు. తొలిసారిగా స్థానిక మీడియాతో పాటు నేషనల్ మీడియా సమక్షంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి పై దాడి ప్రస్తావన వచ్చింది. దీంతో ఓపెన్ అయ్యారు జగన్. గతంలో పెద్దిరెడ్డి, చంద్రబాబు మధ్య జరిగిన వ్యవహారాన్ని బయటపెట్టారు. గతంలో ఇద్దరు మంచి మిత్రులని..కాలేజీలో క్లాస్ మెట్లని..ఈ క్రమంలో వారి మధ్య విభేదాలు వచ్చాయని..ఒక దశలో పెద్దిరెడ్డి చంద్రబాబుపై చేయి చేసుకున్నారని చెప్పుకొచ్చారు జగన్. అది మనసులో పెట్టుకునే చంద్రబాబు ఇప్పుడు పెద్దిరెడ్డి పై రివెంజ్ తీర్చుకుంటున్నారని జగన్ చెప్పుకు రావడం విశేషం. అయితే చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి తో చంద్రబాబు వైరం దశాబ్దాల కిందట నుంచి కొనసాగుతోంది. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు నల్లారి కుటుంబం కూడా పొలిటికల్ గా యాక్టివ్ గా ఉండేది. మధ్యలో చంద్రబాబుకు వచ్చారు. అయితే వీరి మధ్య రాజకీయ విభేదాలే తప్ప..వ్యక్తిగత వైరం లేదని అంతా భావించేవారు. కానీ తాజాగా జగన్ మాత్రం కాలేజీ రోజుల్లో జరిగిన ఘటనగా చెప్పుకొస్తున్నారు. అయితే ఇందులో ఎంత వాస్తవం ఉందో జగన్ కే తెలియాలి. అయితే మాజీ సీఎం హోదాలో జగన్ చేసిన ఈ ప్రకటన పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్ గా మారింది. వైసీపీ ఆవిర్భావం నుంచి జగన్ వెంట నడిచారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. పుంగనూరు నియోజకవర్గం నుంచి సుదీర్ఘకాలంగా ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. ఇప్పటివరకు వరుసగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రాజశేఖర్ రెడ్డి ఉన్నంతవరకు ఆయన అనుచరుడిగా కొనసాగారు. వైసిపి ఆవిర్భావంతో జగన్ వెంట అడుగులు వేయడం ప్రారంభించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవా నడిచింది. ఒక చిత్తూరు జిల్లా కాదు.. రాయలసీమలోనే తన హవా కొనసాగించారు పెద్దిరెడ్డి. అటు పెద్దిరెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి రాజంపేట నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు ఎంపీగా గెలిచారు. ఈ ఎన్నికల్లో కుప్పం నుంచి చంద్రబాబును, హిందూపురం నుంచి బాలకృష్ణను ఓడిస్తానని శపథం చేశారు. ఆయన కుమారుడు పిఠాపురం నుంచి పవన్ ఓడించడానికి సర్వశక్తులు ఒడ్డారు. కానీ వారి విజయాన్ని అడ్డుకోలేకపోయారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి రాజకీయంగా సైలెంట్ అయ్యారు. ఆయన సంస్థలను సైతం దక్షిణాఫ్రికాకు తరలించారన్న వార్తలు వచ్చాయి. ఇటీవల పుంగనూరు భూముల వ్యవహారం సైతం వివాదాస్పదంగా మారింది. వందల ఎకరాలు బినామీల పేరిట ఆయన దోచుకున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం సంభవించడం అందరి వేళ్లు పెద్దిరెడ్డి వైపే చూపాయి. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. దీంతో పెద్దిరెడ్డి అనుచరులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మరోవైపు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టు బిగిస్తోంది. ఉన్నత స్థాయి విచారణ జరుగుతోంది. పెద్దిరెడ్డి చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. ఈ తరుణంలో స్పందించిన జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పెద్దిరెడ్డి చంద్రబాబును తన్నడం వల్లే.. ఆయన మనసులో పెట్టుకొని పగా ప్రతీకార రాజకీయాలతో ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని జగన్ తాజాగా కామెంట్స్ చేయడం విశేషం.

## శ్రీశైలం మల్లన్నసేవలో మంత్రి వాసంశెట్టి సుభాష్

శ్రీశైలం,నంద్యాల జిల్లా శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దర్శించుకున్నారు దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు ఆలయ మర్యాదలనుసరించి ఆలయ ఈవో పెద్దిరాజు, ఏఈఓ శ్రీనివాసులు అర్చకులు,ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు అనంతరం శ్రీస్వామి అమ్మవారిని దర్శించుకుని మల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు

## ప్రతి ఒక్కరి పై రూ.1.44 లక్షల అప్పు

విజయవాడ, జూలై 27, చంద్రబాబు దూకుడు మీద ఉన్నారు. ఒకవైపు పాలనను గాడిలో పెడుతూనే.. మరోవైపు వైసీపీ సర్కార్ వైఫల్యాలను బయటపెడుతున్నారు. జగన్ చేసిన తప్పిదాలను ఎండగడుతున్నారు. శాసనసభ వేదికగా శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు పదేళ్ల ఆర్థిక పరిస్థితి పై సీఎం చంద్రబాబు వైట్ పేపర్ రిలీజ్ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఆర్థిక పరిస్థితి ఏంటి? వైసిపి హయాంలో పాలన ఎలా సాగింది? విధ్వంసం ఏ రేంజ్ లో జరిగింది? దానిని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? అన్న వివరాలను సీఎం చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. విభజన తర్వాత రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని.. తయారీ రంగం తెలంగాణకు వెళ్లిపోవడం.. ఏపీకి వ్యవసాయ రంగం మాత్రమే మిగలడంతో ఆర్థిక పురోగతి లేకుండా పోయిందని చెప్పుకొచ్చారు. అయినా సరే 2014 నుంచి 2019 మధ్య రాష్ట్ర అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం ప్రయత్నం చేసిందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి 16 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చేందుకు ఒప్పందాలు చేసుకున్నామని.. అప్పట్లోనే ఐదు లక్షల కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు చంద్రబాబు. విభజన సమస్యలు పరిష్కారం కాలేదని.. గత ఐదేళ్లుగా జగన్ చొరవ చూపలేదని.. అదే చేసి ఉంటే తెలంగాణతో సమానంగా ముందుకెళ్లేవారమని చంద్రబాబు వివరించారు. కనీసం టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను కొనసాగించి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయ్యేవన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం కొనసాగించి ఉంటే మూడు లక్షల కోట్ల ఆస్తి ఏపీకి సొంతమయ్యేది అన్నారు. జగన్ సర్కార్ ఆస్తులు తాకట్టు పెట్టి 9.74 లక్షల కోట్ల అప్పులు తెచ్చిందని వెల్లడించారుశాసనసభలో కీలక విషయాలను వెల్లడించారు చంద్రబాబు. ముఖ్యంగా ప్రతి మనిషి పై అప్పు విషయంలో స్పష్టతనిచ్చారు. రాష్ట్రంలో ఒక్కరి పైన తలసరి అప్పు రూ. 1.44 లక్షలు గా ఉందని వెల్లడించారు. వైసిపి విధానాల కారణంగా రాష్ట్రానికి ఆదాయం వనరులు తగ్గుముఖం పట్టాయని.. అప్పులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు ఆదాయం పైన అప్పులు చేసిన ఒకే ఒక్కసారి జగన్ అని చంద్రబాబు ఆరోపించారు. ఇలాంటి ఆలోచనలు ప్రపంచంలో ఎవరికి రావని.. ప్రతి శాఖలోనూ నిధులను ఖాళీ చేశారని ప్రకటించారు చంద్రబాబువరుస శ్వేత పత్రాలతో వైసీపీకి చంద్రబాబు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు. ఇప్పటికే నాలుగు శ్వేత పత్రాలు విడుదల చేశారు. గనుల దోపిడీ ద్వారా రాష్ట్రానికి రూ. 9750 కోట్ల మేర నష్టం జరిగిందని చంద్రబాబు వెల్లడించారు. మద్యం విధానంతో 30 వేల కోట్లు పక్కదారి పట్టిందని కూడా ప్రకటించారు. విద్యుత్తు విధానాలతో రూ. 1.29 లక్షల కోట్లు నష్టం వాటిల్లిన విషయాన్ని ప్రస్తావించారు. మొత్తంగా వైసిపి రూ. 9.74లక్షల కోట్లు అప్పు చేసిన వైనాన్ని వెల్లడించారు చంద్రబాబు.సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వరుసగా శ్వేత పత్రాలు విడుదల చేస్తూ వచ్చారు చంద్రబాబు.మీడియా ప్రతినిధుల సమక్షంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీటిని వెల్లడించారు. అయితే శాసనసభ సమావేశాల నేపథ్యంలో.. జగన్ హాజరవుతారని తెలిసి వేదికను అసెంబ్లీకి మార్చారు. కానీ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపిస్తూ ఢిల్లీలో జగన్ దీక్ష చేపట్టారు. దీంతో అసెంబ్లీని వాకౌట్ చేశారు.అయినా సరే చంద్రబాబు శాఖల పనితీరుపై శ్వేత పత్రాల విడుదలను కొనసాగించారు. ఈరోజు ఆర్థిక శాఖ పై విడుదల చేసిన శ్వేత పత్రం లో వైసీపీ సర్కార్ చేసిన అప్పులను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేశారు.

## మళ్ళీ పెరుగుతున్న గోదావరి ప్రవాహా ఉధృతి

ఏలూరు,గోదావరి నదిలో ప్రవాహ ఉధృతి మళ్లీ పెరిగింది. పోలవరం ప్రాజెక్టు ఎగువ స్పిల్వే వద్ద 33.205 మీటర్లు నీటిమట్టం నమోదు అయింది. ప్రాజెక్ట్ నుండి 11 లక్షల 19 వేల 463 క్యూసెక్కుల గోదావరి జలాలు దిగువకు విడుదల చేసారు. పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో ఇంకా ముంపులోనే విలీన మండలాలు వుండిపోయాయి. ఇప్పటికే పునరావస కేంద్రాల్లో కుక్కునూరు మండలం లో 721 కుటుంబాలు వున్నాయి. వేలేరుపాడు మండలంలో 1161 కుటుంబాలకి ఆశ్రయం కల్పించారు. ఉప్పర మద్దిగట్ల, వెంకటాపురం, సీతారామనగర్, శ్రీధర, నడిగూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జలదిగ్బంధంలో రుద్రమకోట, రేపాక కొమ్ము,తాటుకూరుగొమ్ముబోళ్లపల్లి, చిగురుమామిడి, నల్లవరం, తూర్పు మెట్ట, కొత్తూరు, తిరుమలాపురం, కన్నాయిగుట్ట గ్రామాలు వున్నాయి.

## జిల్లా స్టాంప్స్ ఠ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మిక చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ)

బద్వేలు,రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా వైఎస్ఆర్ జిల్లా స్టాంప్స్ ఠ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నమయ్య జిల్లాలో పర్యటన ముగించుకుని.. విజయవాడ వెళుతూ.. మార్గమధ్యంలో కడపలోని స్టాంప్స్ ఠ రిజిస్ట్రేషన్ జిల్లా కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన పలు రకాల రిజిస్టర్ ఫైళ్లను కలెక్టర్, జేసీ లతో కలిసి.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడా సమస్యలు రాకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వర్తించాలాని జిల్లా రిజిస్ట్రార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్టాంప్స్ ఠ రిజిస్ట్రేషన్ జిల్లా అధికారి పివిఎన్ బాబు, అర్బన్ శాఖ సబ్ రిజిస్ట్రార్లు వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.అంతకుముందు కడప కలెక్టర్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియాకు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్ లు పూల మొక్కను అందించే అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ తో కలిసి.. జిల్లాలో పరిస్థిలను అడిగి తెలుసుకున్నారు. ఛాంబర్ లో వారితోపాటు జేసీ అదితి సింగ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లు వున్నారు.

## పోలీసుల అదుపులో మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకట చల పతి

మదనపల్లె,అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధం కేసులో మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మెన్ జింకా వెంకట చలపతిని పోలీసులు శనివారం తెల్లవారు ఝామున 2 గంటలకు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. శనివారం తెల్లవారి ఝామున 2 గంటలకు అయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించి పలు డాక్యుమెంట్లు కూడా తీసుకెళ్లారని సమాచారం.

# మళ్లీ మొదలైన ఎర్రమట్టి దందా



విశాఖపట్టణం, జూలై 27 భీమిలి ఎర్రమట్టి దిబ్బల విధ్వంసంపై గ్రీన్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయిస్తాం.. ఉత్తరాంధ్రలో ప్రకృతి విధ్వంసం, దోపిడీ ఆగాలి..' ఇది 2023 ఆగస్టు 16న వైసీపీ టార్గెట్‌గా పవన్ కల్యాణ్ చేసిన విమర్శలు..! నాడు జగన్ పార్టీ అధికారంలో ఉండగా.. ఇప్పుడు టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి పార్టీలు ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. అయినా సీన్ ఏ మాత్రం మారలేదంటున్నారు పర్యావరణ ప్రేమికులు. నాడు జరిగిన విధ్వంసమే కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగుతుందని ఆరోపిస్తున్నారు. ఏపీలో మూడు రోజులుగా ఎర్రమట్టి దిబ్బల విధ్వంసం రాజకీయ రంగు పులుముకుంది. భీమిలికి సమీపంలో ఉండే ఎర్రమట్టి దిబ్బలు 18 వేల నుంచి 20 వేల సంవత్సరాల క్రితం నాటివి. సాధారణంగా స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మట్టి దిబ్బలు ఏర్పడతాయి. అయితే ఎర్రమట్టి దిబ్బలు మాత్రం వేల సంవత్సరాల క్రితం ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన వాతావరణ మార్పులతో ఏర్పడ్డాయి. ఇలాంటి దిబ్బలు దక్షిణాసియాలో కేవలం మూడు ప్రాంతాల్లోనే ఉండగా.. అందులో భీమిలి ఒకటి. ఇంకోటి తమిళనాడులో ఉండగా.. మరొకటి శ్రీలంకలో ఉంది. అంటే ఇండియాలోనే ఈ తరహా మట్టి దిబ్బలు రెండు చోట్ల ఉన్నట్టు లెక్క. అయితే తమిళనాడులోని టెరీ దిబ్బలతో పోల్చితే భీమిలి ఎర్రమట్టి దిబ్బల సైజ్ చాలా పెద్దది. దాదాపు 12 వందల ఎకరాల్లో ఈ మట్టిదిబ్బలు విస్తరించి ఉన్నాయి.బంగాళాఖాతంలో గడ్డకట్టుకుపోయిన నీరు కారణంగా ఈ ఎర్రమట్టి దిబ్బలు ఏర్పడ్డాయని తెలుసా? అవును?వేల సంవత్సరాల క్రితం గడ్డకట్టుకుపోయిన ఆ నీరు ఎన్నో ఏళ్లకు కరగడం ప్రారంభమైంది. ఇక సాధారణంగా సముద్రం మీదుగా బలమైన గాలులు వీస్తాయని తెలుసు కదా.. అలా వీచిన గాలులకు ఒడ్డున ఉన్న ఇసుక పెద్ద ఎత్తున ఎగిరి ఇసుక మేటలు వేసింది. అవే చివరకు విశాఖ–భీమిలిలో ఎర్రమట్టి దిబ్బలుగా ఏర్పడ్డడానికి కారణమైంది.ఎర్ర మట్టి దిబ్బల విలక్షణమైన లక్షణం దాని ఎరుపు రంగు. ఫెర్రోజినేషన్ అనే ప్రక్రియ కారణంగా ఈ రంగు వచ్చిందని చెబుతుంటారు. హెమిటైట్ అనే ఇనుము అధికంగా ఉండే పదార్థం వదులుగా ఉన్న ఇసుక రేణువులను కప్పుతుంది. ఇది నీరు, సూర్యుడు, గాలికి ఎక్స్‌పోజ్ అవుతుంది. ఆ తర్వాత ఆక్సీకరణం చెంది ఇసుకను అందిస్తుంది. వర్షాలు పడినప్పుడు ఈ ఇసుక దిబ్బల్లోని హెమటైట్‌తో పాటు ఇతర మినరల్స్‌తో నీరు రియాక్ట్ అవుతుంది. ఇది ఐరన్ కలర్ అంటే రెడ్ కలర్‌ను విడుదల చేస్తుంది. ఆ తర్వాత క్రమంగా ఈ ఇసుక ఎరుపు రంగులోకి మారుతుంది.1980, 90 దశకంలో సినిమా షూటింగ్లకు కేరాఫ్‌గా నిలిచిన ఈ ఎర్రమట్టి దిబ్బల అందాలు ఇప్పుడు కనిపించడం లేదు. ఇక ఈ అపురూప సంపదను బ్యూటీ పాయింట్ ఆఫ్ వ్యూగా చూడడం కూడా వాటి గొప్పతనాన్ని తక్కువ చేసినట్టే అవుతుంది. ఈ ఎర్రమట్టి దిబ్బలను భౌగోళిక వారసత్వ సంపదగా 2014లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించినా వాటికి ఎలాంటి రక్షణా లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎవరెవరో వస్తుండడం.. అక్కడి మట్టిని, ఇసుకను తవ్వి తీసుకుపోతుండడం చాలా ఏళ్లుగా కనిపిస్తోంది. అందుకే ఎర్రమట్టి దిబ్బల ప్రాంతంలో ఎక్కువగా గునపాల దెబ్బల గుర్తులే కనిపిస్తున్నాయి.మరోవైపు ఈ ఎర్రమట్టి దిబ్బల ధ్వంసం విషయం రాజకీయ రంగు పులుముకుంది. వైసీపీ, కూటమి పార్టీల ఈ విషయంలో ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటు న్నాయి. ఇదంతా గత వైసీపీ ప్రభుత్వ సమయంలోనే ప్రారంభమైందని టీడీపీ–జనసేన ఆరోపిస్తోంది. అయితే భౌగోళిక వారసత్వ సంపదగా ఉన్న 262 ఎకరాల్ని సంరక్షిస్తూ ఎర్రమట్టి దిబ్బలకు ప్రత్యేక బఫర్‌జోన్ ఏర్పాటుచేసి భూ సమీకరణ పూర్తిచేశామని వైసీపీ కౌంటర్ ఇస్తోంది. ఇక కూటమి ప్రభుత్వం ఆ బఫర్ జోన్‌లోకి చొరబడి మరీ మట్టిని అడ్డగోలుగా తవ్వేస్తోం దని జగన్ పార్టీ ఆరోపిస్తోంది.ఏ ప్రభుత్వమైనా పర్యావరణానికి హానీ చేసే విధంగా నడుచుకుంటే దాని ఎఫెక్ట్ కేవలం సంబంధిత ప్రాంతా నికి, రాష్ట్రానికే పరిమితం కాదు.. అది యావత్ మానవాళిపై ప్రభావం చూపుతుంది. ఈ ఎర్రమట్టి దిబ్బల విధ్వంస విషయాన్ని కూడా రాజకీ యపరం చేస్తుండడం బాధాకరణ మని పర్యావరణవేత్తలు అంటున్నా రు. అసలు విషయాన్ని పక్కన పెట్టి ఇరు పార్టీల నేతలు వాదిం చుకోవడాన్ని తప్పుపడుతున్నారు.

# కడపలో కియా తరహా కంపెనీ...

కడప, జూలై 27, కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అత్యధిక ప్రాధాన్యత లభించింది. ముఖ్యంగా కరువు ప్రాంతమైన రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధి పరుగులుపెట్టేలా వరాల జల్లు కురిపించడంతో ఆ ప్రాంత వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కడప జిల్లాకు బడ్జెట్లో స్థానం కేటాయించడంతో స్థానికులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొప్పర్తి లోని ఇండస్ట్రియల్ కారిడార్‌కు మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం హామీ ఇవ్వడంతో రానున్న రోజులలో ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని స్థానికులు పండుగ చేసుకుంటున్నారు.కడప నగరానికి కూతవేటు దూరంలో ఉన్న విశాఖ ? చెన్నై కారిడార్‌లోని కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్‌కు మహర్దశ పట్టనుంది. కొప్పర్తి కారిడార్‌కు నీళ్లు, విద్యుత్, రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని కేంద్ర బడ్జెట్‌లో ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రత్యేకంగా ప్రకటించారు.7250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కొప్పర్తి పారిశ్రామిక వాడకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు 2007 సంవత్సరంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈ కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటైంది. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ సొంత నియోజకవర్గం కాబట్టి అభివృద్ధి పనులు చేశామంటే చేశామనిపించారు. రోడ్లపై ఆర్చీలు అధునాతనంగా ఏర్పాటు చేయించి తన ఫొటోలు మాత్రం బానే వేసుకున్నారు. అయితే పరిశ్రమలను తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారు.అయితే గతంలో కూటమి ప్రభుత్వాలు ఉన్నప్పుడు కేంద్రం కొప్పర్తి కారిడార్‌కి నిధులు కేటాయించింది? రూ.350 కోట్లతోఎల్రక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటుకు ఆ కారిడార్‌లో పైప్‌లైన్లు మరియు రోడ్లకు సంబంధించి మరోసారి రెండు వందల కోట్ల రూపాయలను కేటాయించింది. ఇప్పుడు అదే కూటమి ప్రభుత్వాలు కొప్పర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టి పారిశ్రామిక వాడను అభివృద్ధి చేస్తామనడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయిదేళ్లలో కొప్పర్తి కారిడార్ అంతా పిచ్చి మొక్కలతో నిండిపోయింది. కొత్తగా ఎలాంటి పరిశ్రమలు రాకపోవడం. మౌళిక వసతులు లేకపోవడంతో అక్కడ ఉన్న అరకొర పరిశ్రమల మనుగడ కూడా కష్టంగా తయారైంది. ఇప్పుడు కడప జిల్లా పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు గడవకుండానే కేంద్ర బడ్జెట్‌లో కొప్పర్తికి స్థానం కల్పించారు. కొప్పర్తి కారిడార్‌కు నీళ్లు, విద్యుత్, రోడ్లు వంటి సదుపాయాల ఏర్పాటు పూర్తైతే పరిశ్రమలు ఏర్పాటై దాదాపు లక్ష మందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని టీడీపీ శ్రేణులు అంటున్నాయి.కడప నియోజకవర్గం కమలాపురం నియోజకవర్గం మధ్య ఈ కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ ఉంటుంది. ఇందులో ఇప్పటివరకు రెండు పెద్ద కంపెనీలు మాత్రమే ఉన్నాయి ఒకటి సీసీ కెమెరాలు తయారు

చేసే అల్టిక్స్ అండ్ కంపెనీ ఒకటైతే.. టీవీ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ మరొకటి ప్రారంభ దశలో ఉంది. అంతేకాకుండా 30 మధ్య చిన్న తరహా పరిశ్రమలు అక్కడ ఉన్నాయి అందులో చిన్న చిన్న సిమెంటు తయారు చేసే కంపెనీలు కూడా ఉన్నాయి. వీటన్నిటిలో నాలుగువేల మంది వరకు ఉపాధి పొందుతున్నారు. అఇండస్ట్రియల్ కారిడార్ లో మొత్తం అభివృద్ధి జరిగితే దాదాపు లక్ష పైచిలుకు మందికి ఇక్కడ ఉద్యోగ అవకాశాలను కల్పించవచ్చని స్థానికులు అంటున్నారు.కరువు ప్రాంతమైన కడప జిల్లాలో ఇలాంటి ఇండస్ట్రియల్ ఏరియా ఏర్పాటు చేయాలన్న వైఎస్ఆర్ ఆలోచన నిజంగా గొప్ప విషయమే రాజకీయాలకు అతీతంగా దాని అభివృద్ధికి చంద్రబాబు కేంద్ర నిధులు రాబడుతుండటంతో సమీపకాలంలోనే కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్‌కి మహర్ధశ పట్టనుంది. విమానయానం, రోడ్డు మార్గం, రైలు మార్గం అన్నీ కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియాకు అనుసంధానమై ఉండటంతో ఇండస్ట్రీలు పెద్ద ఎత్తున్న తరలి వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. కియా కార్లతో అనంతపురం జిల్లాకు కళ తీసుకొచ్చిన ముఖ్యమంత్రి. కొప్పర్తిని ఏ రేంజ్లో డెవలప్ చేస్తారో అన్న ఆసక్తి అందరిలో కనిపిస్తుంది

# వరదలతో అంటువ్యాధుల ప్రమాదం

### పారిశుధ్య పనులకు పెద్దపీట వేయాలి

### సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం

విజయవాడ,జూలై27 ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం ఏలూరులో ప్రజల నిర్లక్ష్యం కారణంగా నగరం కంపు కొడుతోంది. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి గతంలో ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇటీవలి వరదల వల్ల ఉభయ గోదావరిజిల్లాల్లో అంటువ్యాధుల ప్రమాదం ఏర్పడింది. బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి.

## విశాఖకు చేరిన అతిపెద్ద నౌక

విశాఖపట్టణం, జూలై 27, భారత దేశంలోని 13 ప్రధాన ఓడరేవుల్లో ఒకటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి ఏకైక అతి పెద్ద ఓడరేవు విశాఖ పట్నం ఓడరేవు. విశాఖపట్నం ఓడరేవుకు తనదైన ప్రాధాన్యత ఉంది. ఇది భారతదేశం మూడవ అతి పెద్ద ప్రభుత్వ యాజమాన్య నౌకాశ్రయం. పరిణామంలో తూర్పు తీరంలో కొలువైన అతి పెద్ద ఓడరేవు గా ప్రసిద్ధి చెందింది. విశాఖలో మొదటగా చెప్పుకునే పేరులో విశాఖ పోర్ట్ ఉంటుంది. అప్పుడప్పుడు భారీ నౌకలు ఈ విశాఖ పోర్టుకు వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఉంటాయి. ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఈ ఓడ రేవుకు ఉంది. సరుకు రవాణాలో అనేక రికార్డులను సృష్టిస్తూ తన రికార్డులను తానే తిరగరాస్తూ ఖ్యాతిని చాటుకుంటుంది. ఇక తాజాగా విశాఖపట్నం ఓడరేవు అందరి దృష్టిని ఆకర్షించింది.విశాఖపట్నం ఓడరేవుకు అతిపెద్ద నౌక వచ్చింది. ఈ న్యూ కాసిల్ మాక్స్ లైన్ స్థాయి నౌక, ఎంవీ హహైన్ నౌక గురువారం విశాఖపట్నం పోర్టుకు వచ్చింది. ఈ భారీ నౌకను జనరల్ కార్గో బెర్త్ లో లంగర్ వేశారు. ఇప్పటి వరకు భారతీయ పోర్టులకు వచ్చిన అతిపెద్ద సరుకు రవాణా నౌకలలో ఇదే అత్యంత పెద్దదని విశాఖ పోర్టు అధికారులు తెలిపారు. ఈ సరకు రవాణా నౌక 300 మీటర్ల పొడవు, 50 మీటర్ల వెడల్పు, 18.46 మీటర్ల డ్రాఫ్ట్ (నీటిమట్టం నుంచి నౌక లోతు) కలిగి ఉంది. బోత్రా షిప్పింగ్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ నౌక, సరకు నిర్వహణ ఏజెంట్‌గా సేవలందిస్తోంది. ఇది పశ్చిమ ఆఫ్రికాలోని గబాన్ నుంచి 1,99,900 టన్నుల మాంగనీస్ తో చేరుకోగా విశాఖ పోర్టులో 1,24,500 టన్నులు అన్లోడ్ చేశారు. ఈ సరుకును ప్రపంచంలోనే మాంగనీస్ ఎగుమతికి పేర్గాంచిన ప్రముఖ మాంగనీస్ ఎగుమతిదారుడు ఎరామెట్ ఎస్.ఎ. ఫ్రాన్స్ రవాణా చేశారు. షిప్ మరో రెండు రోజులపాటు ఇక్కడే ఉండనుంది.ఈ షిప్‌మెంట్ విశాఖ పోర్టు, బోత్రా షిప్పింగ్ సర్వీసెస్‌కు ఓ మైలురాయిగా నిలిచిందని పోర్టు ఛైర్మన్ అంగముత్తు పేర్కొన్నారు. విశాఖ పోర్టును బల్క్ కార్గో ట్రాన్షిప్‌మెంట్ హబ్‌గా మార్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (వీపీఏ) ఇటువంటి మైలు రాళ్లను చేరుకోవడానికి మరింత కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులో బల్క్ కార్గో ట్రాన్స్‌షిప్‌మెంట్‌కు విశాఖపట్నం ఓడరేవును హబ్‌గా మార్చాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మరోవైపు విశాఖ పోర్టు అథారిటీకి ఇటీవల అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచ బ్యాంకు రూపొందించిన కంటైనర్ పోర్టుల పనితీరు సూచికలో టాప్ 20లో స్థానం సంపాదించుకుంది. సీపీపీఐ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంటైనర్ పోర్ట్‌ల పనితీరును పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ విజయాన్ని ప్రభుత్వంతో పాటు వాటాదారులు, రైల్వేలు, కస్టమ్స్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు అభినందించాయి. ఈ ఘనత సాధించడంలో కీలకపాత్ర పోషించిన సిబ్బందిని పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అభినందించారు. అంతేకాదు 2023–24 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు కార్గో రవాణాలో మెరుగైన పనితీరు కనబరిచి దేశంలోని ప్రధాన ఓడరేవుల్లో 4వ స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే.

## అమ్మాయిలకు గంజాయి అలవాటు చేసి..

### భర్తతో అత్యాచారం చేయిస్తున్న గృహిణి

తిరుపతి,స్థానికంగా వుంటున్న కృష్ణ కిషోర్ దంపతులు తమకు తెలిసిన యువతులను గంజాయికి బానిసలు చేసి అశ్లీల చిత్రాలు తీస్తున్నారు. పద్మావతి యూనివర్సిటీలో బీఎల్ ఫైనల్ ఇయర్ చదువుతున్న యువతికి గంజాయి అలవాటు చేసారి దంపతులు. తన స్నేహితురాలికి గంజాయి అలవాటు చేసి.. కృష్ణకిషోర్ రెడ్డి చేత అత్యాచారం చేయించడమే కాకుండా మహిళ వీడియోలు తీసింది.బాధితురాలి అన్నకు, కాబోయే భర్తకు వీడియోలు, ఫోటోలు పంపించి డబ్బులు డిమాండ్ చేసారు. దాంతో బాధితురాలు తిరుపతి రూరల్ పోలీసులను ఆశ్రయించింది.పోలీసులు భార్యాభర్తలను రిమాండ్కు తరలించారు. గతంలోనూ ఓ యువతిని మోసం చేసి రూ.5 లక్షలు కాజేసినట్టు విచారణలో వెల్లడయింది.

## సకాలంలో పన్నులు చెల్లించండి.

### సర్పంచ్ పాల్ దినాకర్

కౌతాళం,సకాలంలో పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పన్నులు బకాయి ఉన్న ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను, కొళాయి పన్ను , వ్యాపారం చేయువారు లైసెన్స్ ఫీజును మరియు బకాయి ఉన్నవారు సకాలంలో చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ మరియు పంచాయతీ కార్యదర్శి శివప్ప తెలియజేశారు.

## అబ్దుల్ కలాం అందరికీ ఆదర్శప్రాయుడు

బద్వేలు ,రాయచోటి స్థానిక పెట్రోల్ బంక్ వద్ద మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గజమాలవేసి ఘన నివాళులు అర్పించిన రాయచోటి మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాహుల్ రాహుల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం గారిని మనం ఒక మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా ఆయనను ఎలా చూసినా దేశానికి గొప్పఆదర్శ నాయకుడు. 1998 భారత దేశపు అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక రాజకీయ పాత్ర పోషించారు. 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రాణాలికలు సూచించారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత్ రత్నాతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. అలాంటి మహనీయుడు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అతావుల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.అబ్దుల్ కలాం యువతకు స్ఫూర్తి: చమర్తి భారతదేశానికి తొలి మిస్సైల్ పరిచయం చేసిన మాజీ రాష్ట్రపతి వర్యులు,స్వర్గీయ అబ్దుల్ కలాం ప్రపంచ పటంలో భారతదేశాన్ని మిషెల్ పరిజ్ఞానంలో మొదటి వరుసలో ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారేనని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఈసందర్భంగా తెలియజేశారు.9వ వర్ధంతి సందర్భంగా తన క్యాంపు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు.ఈసందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అతి తక్కువ ధరకే స్టంట్ ను పరిచయం చేసిన గొప్ప మహనీయుడు అబ్దుల్ కలాం అనికొనియాడారు.అదేవిధంగా విద్యార్థుల్లో ఉన్న మేధోశక్తిని పెంపొందించడానికి భారతదేశంలోని అత్యంత విద్యావంతులు విద్యను అభ్యసించే ఐఐటి త్రిబుల్ ఐటీ మొదలగు భారత దేశ విద్యాసంస్థలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సెమినార్స్ ఇటువంటి మహనీయుడు,గొప్ప మేధోశక్తి కలిగిన అబ్దుల్ కలాం గారిని చంద్రబాబు సారథ్యంలో మైనారిటీ వర్గానికి చెందిన ఒక శాస్త్రవేత్తను భారతదేశానికి రాష్ట్రపతిగా ప్రతిపాదించారని ఈ సందర్భంగా తెలియజేశారు.

శ్రీ ప్రస్థానం
ఆదివారం 28-07-2024

# గొర్రెల మందపై చిరుత దాడి.

**చిరుత దాడిలో గాయపడిన మేకపోతు.**

**భయాందోళనలో రైతులు.**

**గొర్రెల కాపలాదారులు.**





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-గొర్రెల మందపై చిరుత పులి దాడి చేయడంతో మేకపోతుకు గాయాలయ్యాయి. శనివారం మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతం దగ్గరలో గొర్రెల కాపలాదారులు గొర్రెల మందను మేపుకొనుచుండగా గొర్రెల మందపై అటవీ పొదలలోనుంచి చిరుత పులి అకస్మాత్తుగా ఒక్కసారి దాడి చేయగా గొర్రెల కాపలాదారులు గట్టిగా అరుపులు కేకలు వేస్తూ రాళ్లు విసరగా మేక పోతును విడిచి అడవిలోకి పారిపోయిందన్నారు. కావున అటవీ ప్రాంత సమీపంలోని పొలములో పంటలు వేసుకున్న రైతులందరూ భయాందోళనకు గురవుతున్నారు. కావున ఫారెస్ట్ అధికారులు రైతులు, గొర్రెల మందల కాపరులపై దయ ఉంచి చిరుతపులిని అటవీ ప్రాంతంలోనికి వెళ్లే విధముగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై ఫారెస్ట్ రేంజర్ శ్రీపతి నాయుడును వివరణ కోరగా మా ఫారెస్ట్ సిబ్బందిని అక్కడికి పంపించి ఆ ప్రాంతాన్ని పరిశీలించి చిరుతను పంట పొలములలోనికి రాకుండా చర్యలు తీసుకుంటామని రైతులు, గొర్రెల మంద కాపలాదారులు ఎటువంటి భయాందోళన చెందవద్దని ఆయన తెలిపారు.

# తిరగమాత తెచ్చిన తంటా

**మంటల్లో ఖాళీ బూడిదైన పూరి గుడిసె**

**రూ 1:5 0 లక్షల ఆస్తి నష్టం సర్వం కోల్పోయిన బాధితుడు**



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-రెక్కాడితే గాని డొక్కా నిండని కడు పేద బాధితుడు కూలి నాలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో తిరగమాత రూపంలో మంటలు చెలరేగి ప్రమాదవశాత్తు పూరి గుడిసెకు నిప్పు అంటుకున్న సంఘటన మండల కేంద్రమైన రుద్రవరం లో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన రుద్రవరంలోని దళిత కాలనీలో నివాసముంటున్న జయంతి, ప్రహ్లాదుడు అనే బాధితుడు తమ కుటుంబంతో కూలి పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్నారు. ప్రహ్లాదుని భార్య వంట చేస్తూ పప్పులో తిరగమాత పెట్టి బయటకు వచ్చింది ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి నిప్పు అంటుకొని పూరి గుడిసె కాలిపోయింది. దీంతో బాధితుడు కుటుంబ సభ్యులను రక్షించు కోవాలనే తమ పిల్లలను కట్టుబట్టలతో సురక్షితంగా బయటకు చేర్చుకున్నాడు. విపరీతంగా మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న వస్త్రాలు, తిండి గింజలు, వంట పాత్రలు, విలువైన సామాగ్రి కాలి బూడిదైపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ1:50 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు కాలనీవాసులు చెబుతున్నారు. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే రుద్రవరం పోలీస్ సిబ్బంది మరియు అగ్నిమాపక సిబ్బంది గ్రామస్తులు మంటలను అదుపు చేశారు. లేకపోతే చుట్టుపక్కల ఉన్న ఇండ్లకు కూడా ప్రమాదం సంభవించేదని పలువురు కాలనీవాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు, చర్యలు తీసుకొని అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ప్రహ్లాదుని కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలువురు కాలనీవాసులు ప్రభుత్వ అధికారులను కోరుచున్నారు.



# ఆర్.లింగందిన్నె గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ,



సంజామల మండలం, శ్రీ ప్రస్థానం న్యూస్. సంజామల మండలం ఆర్.లింగందిన్నె గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని మాదిగ వాడవాడలో జెండా దిమ్మెలు ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలనే ఆదేశాల మేరకు ఆర్.లింగందిన్నె గ్రామంలో దిమ్మెను ఏర్పాటు చేసిన సంజామల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గడ్డం రామాంజనేయులు మాదిగ, ఎం.జె.ఎఫ్ గడ్డం వీరాంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం.ఎస్.పి) జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. పెద్దమునయ్య మాదిగ వారు పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో జెండా దిమ్మెను ఏర్పాటు చేసి జెండాను విజయవంతంగా ఎగరవేశారు. ఈ సందర్భంగా గుండాల ఈశ్వరయ్య మాదిగ అన్న మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాన్ని అలుపెరుగని కఠోర శ్రమతో, నిబద్ధతతో, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్న మందకృష్ణ మాదిగ అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఉప కులాల వర్గీకరణ పోరులో 30 సంవత్సరాలను పూర్తి చేసుకున్నామని, ఇంతటి సుదీర్ఘ పోరాటాన్ని ఏ కుల సంఘాలు గాని, రాజకీయ పార్టీలు కానీ చేయలేదని ఇంతటి ఉద్యమ పోరాటాన్ని చేసిన ఘనత ఒక్క మందకృష్ణ మాదిగ అన్నకే దక్కుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై మందకృష్ణ మాదిగ అన్న అడుగుజాడల్లో 30 సంవత్సరాలుగా నడుస్తున్నమని,జాతి యావత్తూ ఎదురుచూస్తున్న కల అతిత్వరలో నెరవేరబోతుందని, జాతి కాంక్ష నెరవేరబోతున్న తరుణంలో ప్రతీ గ్రామంలో, ప్రతీ మాదిగ వాడలో దిమ్మెలను ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ గావించాలని ఆర్.లింగందిన్నె గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించిన సంజామల మండల అధ్యక్షుడు గడ్డం రామాంజనేయులు మాదిగ,మాదిగ జర్నలిస్ట్ ఫోరం గడ్డం వీరాంజనేయులు మాదిగ సహోదరులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి నాయకులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ, ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు పెద్ద మునయ్య మాదిగ, నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుకత్తి ఓబులేసు మాదిగ,ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ, కొలిమిగుండ్ల మండలం అధ్యక్షులు నాగేశ్వరావు మాదిగ,కోవెలకుంట్ల మండల అధ్యక్షులు విజయ్ మాదిగ, పేరుసోముల పెద్దన్న మాదిగ, చిన్నరాయుడు మాదిగ,సంజామల మండల అధ్యక్షులు గడ్డం రామాంజనేయులు మాదిగ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం గడ్డం వీరాంజనేయులు మాదిగ, లోటుగాళ్ల శ్రీనివాస్ మాదిగ, స్థానిక గ్రామస్తులు,మహిళలు,పిల్లలు,పెద్దలు కలిసి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి.

**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్**





కర్నూలు జులై 27:? ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలి. జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ శనివారం కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించే విధంగా ఆర్టీసి, ట్రాన్స్ కో, నేషనల్ హైవే అథారిటి, మున్సిపల్ , పోలీసు, ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మాట్లాడుతూజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల భద్ర తకు అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమైన రహదారులలో , రద్దీ ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. నేర నివారణకు దోహదపడతాయన్నారు. పని చేయని సిసి కెమెరాల లోటు పాట్లు తెలుసుకుని పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన మలుపుల వద్ద బారికేడ్లు, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందు పరచా లన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. కర్నూలు నగరంలో ఆటోలు ఇతరులకు ఇబ్బంది లేకుండా ఫ్రీ లెఫ్ట్ గా వెళ్ళేందుకు ఒక రూట్ లో వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు ఆర్టీసి బస్ స్టాండ్ లోకి వెళ్ళి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకునే విధంగా ఆటోలకు ఒక స్థలం కేటాయించే విధంగా పరిశీలన చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా ప్రయాణికులను ఎక్కించుకునే సమయంలో రోడ్ల మధ్యలో బస్సులు , ఆటోలు నిలపకుండా , రోడ్డు ప్రక్కకు , ఒక సైడ్ వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు రైల్వే స్టేషన్ కు గూడ్స్ రైళ్ళ లో వచ్చే రైస్ ( బియ్యం ) ను గోడౌన్ల కు తరలించే లారీలు కర్నూలు పట్టణంలో రాత్రి వేళ మాత్రమే తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని రద్దీ ప్రాంతాలలో సర్కిళ్ళ మధ్యలో నిర్మాణాలు జరుగుతుంటే ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా త్వరగా పూర్తి చేసే విధంగా మున్సిపల్ శాఖ వారు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా కరెంట్ పోల్స్ ఉంటే వాటిని కూడా పరిశీలించాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం పై తీసుకోవలసిన ఇతర చర్యల పై ట్రాఫిక్ సిఐ గారికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా అన్ని శాఖల అధికారులు ఎస్పీ సూచనలకు సానుకూలంగా స్పందించి ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించే విధంగా అన్ని రకాల చర్యలను సమన్వయంతో తీసుకుంటామని జిల్లా ఎస్పీ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు మహబూబ్ నగర్, కడప, అనంతపురం డివిజనల్ అధికారులు, మున్సిపల్ అధికారులు డిప్యూటి సిటి ప్లానర్ సంధ్యారాణి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరి రాజు, ఎఈ ప్రవీణ్, బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ శబరీష్ , ఆర్టిసి ఆర్ ఎం శ్రీనివాసులు, ట్రాఫిక్ సిఐ గౌతమి, డిటిఆర్ బి సిఐ ఆదినారాయణ రెడ్డి, ట్రాన్స్ కో అధికారులు సిఐ పార్ధసారథి రెడ్డి, ఎస్ ఈ ఉమాపతి ఉన్నారు.

# పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి నీటి విడుదల

**రాయలసీమ ప్రాంత రైతులకు శుభ పరిణామం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల, కందనవోలు జూలై 27:-నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా దిగువ సాగునీటి రిజర్వాయర్లకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి నీటిని విడుదల చేశారు. శనివారం నందిక నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్యతో కలిసి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ మధ్య గేటుకు సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించి బటన్ నొక్కి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. నీటి విడుదల అనంతరం కృష్ణమ్మకు చీరే సారె నీటిలో వదిలి వాయనం



సమర్పించారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటిని విడుదల చేయడం రాయలసీమ రైతులందరికీ శుభ పరిణామం అన్నారు. కృష్ణా బేసిన్ ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురవడం వల్ల భారీగా వరద నీరు శ్రీశైలం జలాశయానికి పోత్తేడంతో జులై నెలలోనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి నీటిని విడుదల చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని సాయంత్రానికి పదివేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల పెంపుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 16.95 టీఎంసీలు, అవుకు రిజర్వాయర్ 12 టీఎంసీలు, గోరుకొల్లు రిజర్వాయర్లకు 4.1 టీఎంసీల సామర్థ్యం వరకు నీటితో నింపుతామన్నారు. ఉద్యాన పంటల సాగులో నీరు ఆదా కావడంతో పాటు అధిక ఆదాయం వస్తోందని... రైతులందరూ ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపి మంచి దిగుబడులు సాధించి వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలని రైతులను సూచించారు. పోతిరెడ్డిపాడు నీటి విడుదలపై రాయలసీమ ప్రాంత రైతులందరికీ ఈ సందర్భంగా శుభాభినందనలు తెలిపారు. నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని ఎగువ ప్రాంతాలలో వర్షాలు కురవడం వల్ల కృష్ణా బేసిన్ లోని అన్ని డ్యాములు నిండుతున్నాయన్నారు. శ్రీశైల జలాశయ వెనుకటి జలాలతో తెలుగు గంగా, ఎస్ఆర్బిసి కాలువల ద్వారా రాయలసీమ రైతాంగానికి ఉపయోగపడే విధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటిని విడుదల చేయడం శుభపరిణామం అన్నారు. శ్రీశైలం ముప్పు ప్రాంతానికి గురై 98 జీఓలోని సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తామని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. జల వనరుల శాఖ ఎస్ఈ వెంకటరమణ, ఆత్మకూరు ఆర్డీవో ఎం దాసు, పోతులపాడు గ్రామ సర్పంచ్ నిర్మలమ్మ, డిఇ లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు

# మంగ పల్లెలో ఉచిత వైద్య శిబిరం



సంజామల మండలం / శ్రీ ప్రస్థానం న్యూస్,: సంజామల మండలం మంగ పల్లి గ్రామంలో ఆదివారం ఉచితవైద్యశిబిరంశిబిరంనిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ పెద్దారెడ్డి దస్తగిరి రెడ్డి తెలిపారు. కోయిలకుంట్ల సంజామల మండలం ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య పరీక్షల అనంతరం అనారోగ్య సమస్య ఉన్నవారికి ఉచితంగా మందులు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## పార్లపల్లి జయన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక



ఎమ్మిగనూరు-పార్లపల్లి గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు అడ్వకేట్ జయన్న అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి పార్టీ మరియు మేము అండగా ఉంటామని తెలియజేసిన వైఎస్ఆర్సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక ఈ కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ, బుట్టా ప్రతుల్, బి ఆర్ బసిరెడ్డి, భీమిరెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, ముగితి విరుపాక్షి రెడ్డి, పేట శ్రీనివాస్ రెడ్డి, పాల శ్రీనివాస్ రెడ్డి,కోటేకల్ లక్ష్మన్న, మహబూబ్ బేగ్, ఫయాజ్,పార్లపల్లి గ్రామ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు ప్రతి నీటి చుక్కా విలువైనదే.

శ్రీశైలం రిజర్వాయర్ కు ఎంతకాలం వరద వస్తుందో చెప్పలేని పరిస్థితి. ఒకవైపేమోప్రాజెక్టు నిండీ నిండకముందే గేట్లు ఎత్తి నీటిని కిందకు వదిలేస్తున్నారు. మరొకవైపు కరెంటు ఉత్పత్తి పేరుతో అడుగు వరకు నీటిని తోడేస్తున్నారు. కరువుప్రాంతమైన రాయలసీమకు నీరందాలంటే ప్రాజెక్టులో 854 అడుగులమేర నీరు వుండాలి. కానీ గత కొన్ని సంవత్సరాలుగా రాయలసీమ ప్రాంతాన్ని విస్మరించి శ్రీశైలం ప్రాజెక్టు అడుగంటేలా చేస్తూ నీటిని దిగువకు తీసుకెల్తూనే వున్నారు. ఈ పరిస్థితి మారాలి అని తెలిపారు రాయలసీమ దాహార్తిని తీర్చడానికి, వ్యవసాయ అవసరాలకు తీర్చడానికి శ్రీశైలం ప్రాజెక్టులో 854 అడుగుల నీటి నిల్వ వుండేలా చర్యలు తీసుకుంటూనే, రాయలసీమ మారుమూల ప్రాంతాలకు నీరందేలా చెరువులు, రిజర్వాయర్లను నింపేలా ప్రభుత్వం నిర్ణయాత్మక ప్రణాళికలను రూపొందించాలి. నీటి హక్కులు ఉన్నప్పటికీ తగినన్ని రిజర్వాయర్లు లేకపోవడంతో ఏనాడు కూడా పూర్తిగా నీటిని రాయలసీమ



వినియోగించుకోలేక తీవ్రంగా నష్టపోతున్నది. ఈ విషయమై రాయలసీమ సాగునీటి సాధన సమితి గత పన్నెండేళ్ళుగా అనేక ఉద్యమాలను చేపట్టడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిరుపయోగంగా సముద్రంలోకి పోతున్న నీటిని ఒడిసిపట్టేలా తగినన్ని రిజర్వాయర్లు, చెరువుల నిర్మాణాలను చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి కోరుకుంటున్నది. మా గొంతు తడవడానికి ప్రతి నీటి చుక్క మాకు విలువైనదే...! ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల తుంగభద్ర, కృష్ణా నదీజలాలు శ్రీశైలం రిజర్వాయర్ లోకి భారీగా వస్తాయని ముందస్తు సమాచారం వున్నప్పటికీ రాయలసీమకు నీటి విడుదలకు సంబంధించి జలవనరుల శాఖ ప్రభుత్వ అనుమతులు తీసుకోవడంలో నిర్లిప్తంగా వ్యవహరించింది. సాగునీటికే కాకుండా, త్రాగునీటి విడుదలకు ప్రతి నీటి చుక్క విలువైనది. శ్రీశైలానికి భారీ వరద నేపథ్యంలో రాయలసీమ ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులు నింపేలాగా జలవనరుల శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి. జాతీయ రహదారి నిర్మాణం వలన దుద్యాల దగ్గర కె.సి.కెనాల్ కాలువ లైనింగ్ దెబ్బతినింది. తాత్కాలిక మరమ్మత్తులు కూడా సకాలంలో జరగకపోవడం వలన, నీటిలభ్యత వున్నప్పటికీ కె.సి.కెనాల్కునీటి విడుదలఆలస్యం అవుతుంది.

# రాష్ట్ర జంపర్ ఆఫ్ కార్యక్రమ ఘనంగా నిర్వహణ.

**బిజెపి నాయకులు నిమ్మకాయల సుధాకర్**

నంద్యాల జూలై 27రాష్ట్ర జంపర్ ఆఫ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని నిమ్మకాయల సుధాకర్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాశ్రీ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి ఏపీ ఎస్ ఏ పి ఈ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ రెడ్డి సీనియర్ న్యాయవాది ఖాదరబాద్ నర్సింగ్ రావు హోండా షోరూం పరమేశ్వర రాజశేఖర్ వెంకటేశ్వర విద్యా మందిర్ చైర్మన్ వెంకటరాముడు జంప్రోప్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమణ కార్యదర్శి సుబ్బయ్యసీఈవో రాజు పాల్గొన్నారు అనంతరం రామకృష్ణ విద్యా సంస్థల అధినేతరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జంపర్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757